# గిరిజన గురుకుల విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు నర్సుల శిక్షణ కార్యక్రమం

**తొట్టంబేడు, గాయత్రి వార్తలు, డిసెంబర్ 23:రిపోర్టర్ : మునిరత్నం**

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల కార్యదర్శి శ్రీమతి గౌతమి, ఐఏఎస్ గారి సూచనల మేరకు మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగు గంగ కాలనీ వద్ద ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల బాలికల విభాగంలో ఒక రోజు నర్సుల శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, సత్యసాయి జిల్లాల పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు మరియు కళాశాలల్లో పనిచేస్తున్న నర్సులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి %ూాణ% శ్రీ రామోహన్ రెడ్డి మాట్లాడుతూ, గిరిజన సంక్షేమ గురుకుల విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్ నిర్మాణంలో నర్సుల పాత్ర అత్యంత కీలకమని, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు ఆరు శిక్షణ తరగతులు పూర్తయ్యాయని, ఇది ఏడవ శిక్షణ కార్యక్రమమని తెలిపారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మంచి ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా నర్సులు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం బాగుంటేనే వారు చదువులో రాణించి మంచి భవిష్యత్‌ను నిర్మించుకోగలరని ఆయన పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రెడ్డి రూపేష్ గౌడ్ మాట్లాడుతూ, నర్సులు చిత్తశుద్ధితో సేవాభావంతో పనిచేయాలని సూచించారు. ఆరోగ్య సంరక్షణలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద సమస్యలకు దారి



తీస్తుందని, అందుకే ప్రతి నర్స్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. లలిత మాట్లాడుతూ, సేవాభావంతో పని చేసినప్పుడే ఉన్నతమైన సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. గిరిజన విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావడంలో గురుకుల నర్సుల పాత్ర అమూల్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రజని, నాగేశ్వర్ రావు, రాధాక ృష?, ఉపాధ్యాయులు, నర్సులు తదితరులు పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సిపిఐ 100 వసంతాల వేడుకలు

**అమరావతి డిసెంబర్ 23 గాయత్రి వార్తలు,**

దేశ సంపూర? స్వాతంత్ర ఉద్యమంలో వెన్ను చూపని వీరుని వలే ఉద్యమాన్ని నిర్వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని పల్నాడు జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరా పట్నం రామక ృష? అన్నారు సిపిఐ 100 సంవత్సరాలు నిండిన సందరాన్నీ పురస్కరించుకొని మండల కేంద్రమైన అమరావతిలో మంగళవారం సిపిఐ కార్యాలయం నుండి ప్రదర్శన నిర్వహించి అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందరరేగా పెద్దకూరపాడు నియోజవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిరంతరం పేదల పక్షాన నిలిచి పోరాటం నిర్వహించిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు భూస్వామ్య మెడలవుంచి భూమిలేని వ్యవసాయ కార్మికులకు లక్షలాది భూములు పంచిన చరిత్ర సిపిఐ అన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల హక్కుల కోసం ప్రభుత్వ నియంత పాలన వ్యతిరేక ఉద్యమాలు నిర్వహించటంలో ప్రథమ శ్రేణిలో



నిలిచిందని అన్నారు సిపిఐ జిల్లా నాయకులు శరణం విజయ మాట్లాడుతూ బ్యాంకుల జాతీయకరణ గ్రామీణ ఉపాధి రైతాంగానికి గిట్టుబాటుధర నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని వలస కూలి విధానాన్ని అరికట్టేందుకు సాగిన సమరంలో సిపిఐ అగ్ర భాగాన నెలసి ప్రజల హ ృదయాల్లో స్థిరత్వంగా పదులపరుచుకుందని అన్నారు కార్యక్రమంలో అమరావతి మండల సిపిఐ కార్యదర్శి కారంపూడి చెన్నకేశవరావు అమరావతి సిపిఐ కార్యదర్శి శీలం ముని సిపిఐ ఆర్గనైజర్ సెక్రెటరీ టి వెంకటేశ్వర్లు జె యుగంధర్ కె మంత్రాలు యేసు ఏ గోపి ఏం మరియమ మహిళా సమైక్య నాయకురాలు మేడ మల్లేశ్వరి ఎం వెంకటేశ్వర్లు జోజి మాణిక్యం పెద్ద సంఖ్యలో కార్యకర్తలు మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రీకాళహస్తి బస్సు షెల్టర్‌లో గోనిసంచిలో మృతదేహం లభ్యం

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 23, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్**



శ్రీకాళహస్తి పట్టణంలోని బంగారమ్మ గుడి సమీపంలో, కైలాసగిరి కాలనీకి వెళ్లే మార్గం పక్కనే ఉన్న బస్సు షెల్టర్‌లో గుర్తుతెలియని మ ృతదేహం లభ్యమవడం కలకలం రేపింది.స్థానికుల సమాచారం ప్రకారం, ఆ బస్సు షెల్టర్‌లో గత ఐదేళ్లుగా ఒక వ ృద్ధుడు అరటి పండ్లు విక్రయిస్తూ, అదే షెల్టర్‌ను నివాసంగా మార్చుకుని జీవనం సాగించేవాడు. సుమారు పది రోజుల క్రితం ఆ వ ృద్ధుడు మ ృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు.ఇదిలా ఉండగా, రాబోయే మహాశివరాత్రి ఉత్సవాలను ద ృష్టిలో పెట్టుకుని దేవస్థానం అధికారులు బస్సు షెల్టర్‌ను శుభ్రం చేయడానికి జేసీబీని తీసుకువచ్చారు. శుభ్రపరిచే పనుల సందరరేగా షెల్టర్‌లో గోనిసంచిలో కట్టి పూడ్చివేసిన స్థితిలో ఉన్న మ ృతదేహం బయటపడింది.ఈ ఘటనపై దేవస్థానం సిబ్బంది వెంటనే విఆర్ఓ, పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మ ృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. లభ్యమైన మ ృతదేహం ఎవరిది? అక్కడ నివసించిన వ ృద్ధుడిదేనా? లేక వేరే ఎవరిదైనా అన్న కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, మ ృతదేహాన్ని సుమారు ఆరు నెలల క్రితమే పూడ్చివేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తమవుతోంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీకాళహస్తి మార్కెట్ చైర్మన్



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 23, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్**

వ్యవసాయ మార్కెట్ కమిటీ కమిషనర్ విజయ సునీత ఐఏఎస్ ని శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా కమిషనర్‌ను శాలువాతో సన్మానించి గౌరవం తెలియజేశారు.

ఈ భేటీ సందరరేగా శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్‌కు సంబంధించిన పలు కీలక అంశాలపై ఇద్దరి మధ్య సుదీరంగా చర్చ జరిగింది. ముఖ్యంగా మార్కెట్ అభివ ృద్ధి, రైతులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడం, మౌలిక వసతుల పెంపు, వ్యాపారుల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై చర్చించినట్లు సమాచారం. మార్కెట్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కమిషనర్ విజయ సునీత ఐఏఎస్ పలు సూచనలు చేసినట్లు తెలిసింది. రైతుల ప్రయోజనాలను ద ృష్టిలో పెట్టుకుని మార్కెట్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించినట్లు అధికారులు తెలిపారు.

ఈ భేటీతో శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ అభివ ృద్ధికి సంబంధించిన కీలక నిర?యాలు త్వరలోనే అమలు కానున్నాయన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

# శ్రీకాళహస్తిలో అయ్యప్ప భక్తుల బస్సు ప్రమాదం ముగ్గురికి స్వల్ప గాయాలు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 23, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**




భక్త కన్నప్ప వంతెన ను ఢీ కొట్టిన అయ్యప్ప స్వాముల బస్సు అయ్యప్ప స్వామి దర్శనం అనంతరం తిరుగు ప్రయాణం చేస్తున్న అయ్యప్ప స్వామి భక్తులకు పెను ప్రమాదం తప్పింది, స్థానికులు తెలిపిన వివరాలు మేరకు దర్శి ప్రాంతానికి చెందిన అయ్యప్ప భక్తులు శబరిమలై వెళ్లారు, తిరుగు ప్రయాణంలో శ్రీకాళహస్తికి చేరుకున్నారు,దర్శనానికి వెళ్లే క్రమంలో బస్సు డ్రైవర్ ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి సువర?ముఖి నదిపై నిర్మించిన భక్త కన్నప్ప వంతెన గోడను బలంగా ఢీకొంది. బస్సులో ఉన్న ముగ్గురు అయ్యప్ప స్వాములకు తేలికపాటి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు అటువైపున వాహనాల రాకపోకలు నిలిపివేసి గోడను ఢీకొన్న బస్సును పక్కకు తీశారు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏరులై పారుతున్న మద్యం పట్టించుకోని ఆబ్కారీ శాఖ నిద్రపోతుందా..

**ఏలూరు జిల్లావేలేర్పాడు ఏ కుక్కునూరు గాయత్రి వార్తలు.. రిపోర్టార్ ::మల్లేష్**



కుక్కునూరు మండలం లో కుక్కునూరు ఉప్పేరు లో 2 మద్యం దుకాణాలు వున్నాయి.ఇ దుకానాలకు అనుబంధం గా 150నుండి 230వరకూ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు.ఒకపక్కా సీఎం చంద్రబాబు నాయుడు గారు ప్రజల ఆరోగ్యం ద ృష్టిలో ఉంచుకుని ఇ బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠిన చెర్యలు తీసుకోవాలి అని చెపుతుంటే. మరోపక్క నిమ్మకూ నీరేతిన్న విధంగా ఎక్సైజ్ శాఖ వారు అసలు బ్రాంది షాపులు ని పట్టించుకోవడం లేదు. ప్రజల వదకే పాలనా అన్నా చందగా బ్రాంది షాపులు వాళ్ళు ప్రతి ఊరిలో రెండు నుండి అయిదు వరకు షాపులు వద్ద కె వెళ్లి మందు సప్లై చేస్తున్నారు. విచిత్రం ఏమిటంటే వైన్ షాపు లో దొరకని బ్రాండ్ బెల్ట్ షాపుల్లో దొరుకుతుంది.. రోజుకీ రెండుమూడు సార్లు ఆటో లో కానీ స్కూటీ లో గాని బైక్ మీద గాని అట్టు వేలేరు నుండి ఇటు లంకలపల్లి వరకు 40కిలోమీటర్లు వరకూ మద్యం ఎరులై పరుతున్న పట్టించుకోని అధికారులు ఇటు మద్య%శీ% షాప్ వాళు ్ళ సిండికేట్ గా ఏర్పడి మద్య%శీ% ఎన్ని విధాలుగా అమ్మలో అన్ని దారులో సరఫరా చేస్తున్నారు. జిల్లాలో అధికారులు ఉన్నారాలేరా

# ఉద్యోగ సంఘాల నేత చెంచురత్నం యాదవ్‌కు ఘన సత్కారం



**తొట్టంబేడు, డిసెంబర్ 23, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్**

ఆంధ్రప్రదేశ్ ఎన్జీవో శ్రీకాళహస్తి తాలూకా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన చెంచురత్నం యాదవ్‌ను తొట్టంబేడు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందరరేగా గాలి మురళి నాయుడు మాట్లాడుతూ, చెంచురత్నం యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, బాధ్యతాహితంగా విధులు నిర్వహించి ఉద్యోగ సంఘ నాయకులు, ఏపీ ఎన్జీవో సభ్యులు, ఉద్యోగస్తుల సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా క ృషి చేయాలని కోరారు.అనంతరం చెంచురత్నం యాదవ్ మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా ఎన్జీవో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడిగా పనిచేస్తూ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగస్తుల కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించానని తెలిపారు. ఉద్యోగుల సమస్యలను గుర్తించి పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులోనూ అదే నిబద్ధతతో కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఎన్జీవో సభ్యులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# హోంగార్డు అందే శ్రీధర్ కు ప్రశంసా పత్రం

**పెదకూరపాడు. గాయత్రి వార్తలు, 23/ డిసెంబర్**

## మేమున్న అంటూ ముందుకు వస్తున్న. ప్రజలకి ధైర్యాన్ని నింపుతూ పెద్దకూరపాడు పోలీస్



పోలీస్ శాఖలో హోంగార్డుల సేవలు కీలకమని సత్తనపల్లి డిఎస్పి హనుమంతరావు అన్నారు. మంగళవారం పెదకూరపాడు పోలీస్ స్టేషన్ ను డిఎస్పి వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందరరేగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అత్యంత ప్రతిభ చూపిన హోంగార్డు అందె శ్రీధర్ కు క్రోసూరు సిఐ ప్రత్తిపాటి సురేష్ తో కలిసి ప్రశంసా పత్రం అందించారు.. విధి నిర్వహణలో నీతి నిజాయితీతో అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించి శ్రీధర్ అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్లో రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను ఎస్ఐ గిరిబాబును అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. నిత్యం క్రమశిక్షణతో మెలుగుతూ పోలీసుల ప్రతిష్టను పెంచేలా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

# యానాది కాలనీ సమస్యలు పట్టించుకోని అధికారులు సిపిఐ విమర్శ

**ఏర్పేడు,డిసెంబర్ 23,గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్**

మండలంలోని మోదుగుల పాలెం పంచాయతీ కుమ్మరమిట్ట యానాది కాలనీలో నివసిస్తున్న 50 యానాదుల కుటుంబాలకు కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన యానాది కాలనీని పరిశీలించారు. కాలనీలో కనీసం త్రాగునీరు,వీధిలైట్లు లేక డ్రైనేజ్ కాలవలు లేకపోవడం చాలా దురద ృష్టకరమన్నారు. త్రాగునీరు బోరు పోయి రెండు నెలలు గడుస్తున్నా ఎంపీడీవో కానీ, పంచాయతీ కార్యదర్శి ఈ కాలనీ వైపు చూడకపోవడం ఎంతవరకు సమంజసం మన్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు ఈ కాలనీలో త్రాగునీటి సౌకర్యం,వీధిలైట్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి తొండు మల్లికార్జున్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రమేష్, యానాది సంఘం నాయకులు ఈశ్వరయ్య, వెంకటేష్, శివ ,మునెమ్మ లు పాల్గొన్నారు.



